క్లుప్తంగా

వాల్మీకి విగ్రహావిష్కరణ



పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని కడుకుంట్లలో గ్రామ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాల్మీకి విగ్రహావిష్కరణ చేశారు. వాల్మీకి రాష్ట్ర నాయకులు మండ్ల వేణుగోపాల్ నాయుడు, రామ్మూర్తినాయుడు, రాష్ట్ర మార్పిడి డైరెక్టర్ విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు పెద్ద ముక్కుల రవికుమార్ పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాల్మీకి నాయకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ పరీక్షలు



కొత్తకోట: పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆఫ్ వారియర్స్ షోటోఖాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించినట్లు ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ పోటీల్లో 32మంది విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబర్చడంతో బెల్టులు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్స్ హరీష్‌యాదవ్, జాఫర్‌సాధిక్, శివరాజ్, పరమేష్, కురుమూర్తి, ఎండీ ఇంతియాజ్, జాంగీర్, హఫీజ్, హర్షవర్ధన్, కార్తికేయ, అజ్మీర్, గౌస్‌పాషా ఉన్నారు.

అంగన్‌వాడీ భవనం నిర్మించండి



వీపనగండ్ల: మండలంలోని కల్వరాలలో అసంపూర్తిగా దర్శనమిస్తున్న నూతన అంగన్‌వాడీ భవనానికి అవసరమైన నిధులు మంజూరు చేసి వెంటనే భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఇరుకుగదుల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని నూతన భవనాన్ని నిర్మించి అన్ని వసతులు కల్పిస్తామని చెప్పిన అధికారులు భవన నిర్మాణంపై స్పందించడం లేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు.

ఎల్‌ఓసీ అందజేత



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన దేవమ్మ అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. వైద్య ఖర్చుల కోసం ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన నాయకులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రూ.1.60లక్షలు మంజూరు చేయించారు. ఎల్‌ఓసీ కాపీని బుధవారం జిల్లా కార్యాలయం వద్ద ఏఐసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కదిరె రాములు, రోహిత్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి సైకిల్..



వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్న గంధం కార్తీక్‌కు బాల్‌నగర్ టీ బ్రేక్ యజమాని చంద్రశేఖర్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సైకిల్ వితరణ చేశారు. జీవనోపాధి కోసం ఉదయం కాలినడక న్యూస్ పేపర్ వేస్తున్నాడని తెలుసుకొని సైకిల్ ఇప్పించినట్లు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీటీ శ్యామ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు, ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, ద్యారపోగు శివ తదితరులు పాల్గొన్నారు.

కూలి డబ్బులు చెల్లించండి

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్‌లో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొన్ని నెలలుగా పనిచేస్తున్న డబ్బులు చెల్లించడం లేదని కూలీలు ఆరోపించారు. ఈ విషయంపై స్థానిక ఎంపీడీఓకు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదని, ఉన్నతాధికారులు స్పందించి కనీసం రోజువారి కూలి రూ.400 నుండి రూ.500 ఇవ్వాలని కూలీలు కోరుతున్నారు.



గోపాల్‌పేటలో ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు



మిరాసిపల్లిలో ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి



సంకిరెడ్డిపల్లిలో..



ఆగారంలో..

కనులపండువగా రాములోరి కల్యాణోత్సవం

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో బుధవారం రాములోరి కల్యాణం కనులపండువగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరయ్యారు. ఉదయం నుంచి హోమం, బలిహరణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాములోరికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవానికి ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆత్మకూర్: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాములోరి కల్యాణం ఘనంగా జరిపించారు. అలాగే శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో, బీసీ కాలనీ శివాలయంలో, మల్లాపురం ఆంజనేయస్వామి ఆలయంలో, ఆరేపల్లి, మూలమళ్ల, పిన్నంచర్ల, తిప్పుడంపల్లి, తూంపల్లి, వీరరాఘవపురం, బాలకిష్టాపూర్ తదితర గ్రామాల ఆలయాల్లో వేడుకలు కనుల పండువాగా జరిపించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీను, చైర్‌పర్సన్ గాయత్రిరవియాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీఎంపీపీ శ్రీధర్‌గౌడ్, గాడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అమరచింత: మండల కేంద్రంలోని రామాలయంలో, మాల వీధిలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య రాములోరి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు సౌకర్యాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం సీతారామస్వామి ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగించారు. కార్యక్రమంలో మోదీ మనోహర్‌రాజ్, తాటికొండ రమేష్, సత్యనారాయణ, కొంగరి భాస్కర్, జాల్ది నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థానంలో..

మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో అమ్మపురం సంస్థానదీశుడు శ్రీరాం భూపాల్‌కు చెందిన బంగ్లాలో నిర్వహించిన సీతారామస్వామి కల్యాణ ఉత్సవానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణితో హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కల్లుగీత డిపార్టుమెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్, జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని కోట్ల ఆంజనేయస్వామి ఆలయంతో పాటు మండలంలోని మిరాసిపల్లి, కనిమెట్ట గ్రామాల్లోని ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా అమడబాకుల ఆంజనేయస్వామి ఆలయంలో బీజేపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ, నియోజకవర్గ ఇన్‌చార్జీ కొండ ప్రశాంత్‌రెడ్డి పూజలు చేశారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి మండలంలోని దొడగుంటపల్లిలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో, పామిరెడ్డిపల్లిలో ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాథస్వామి ఆలయంలో, వనపర్తి మండలంలోని మెట్టుపల్లి, కడుకుంట్లలో శ్రీరాముడి కల్యాణం ఘనంగా జరిపించారు.

మదనాపురం: మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. దుప్పల్లి, అజ్జకొల్లు, దంతనూరు, నర్సింగాపురం, తిర్మాలయపల్లి తదితర గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు రాయినిపల్లి, బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి, రేమద్దుల, శాగాపూర్, మాందాపూర్, గోప్లాపూర్, దొండాయిపల్లి, కొత్తపేట, దావాజిపల్లి, చింతకుంట, చిక్కేపల్లి తదితర గ్రామాల్లో ఆలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను నిర్వహించారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని కుమ్మరిగేరి ఆంజనేయస్వామి ఆలయంతో పాటుగా మానాజీపేట, సల్కెలాపురం, గట్టుకాడిపల్లి, పర్వతాపురం, కమాలోద్దీన్‌పూర్, ఆగారం, అల్లమాయపల్లి తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ప్రజలు కమనీయంగా నిర్వహించారు.



మదనాపురంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



చింతకుంట ఆలయంలో..



పాన్‌గల్‌లో..



మెట్టుపల్లిలో..



శ్రీరంగాపురంలో..



దుప్పల్లిలో..



ఖిల్లాఘనపురంలో..



చిక్కేపల్లిలో..



పాన్‌గల్‌లో విగ్రహాల ఊరేగింపు



ఆత్మకూర్‌లో..



వనపర్తిలోని బాల్‌నగర్‌లో..



పెబ్బేరులో రాముడి ఊరేగింపు



కనిమెట్టలో..



జూరాలలో..



ఖిల్లాఘనపురంలో..



అమరచింతలో..



నాగల్‌కడ్మూర్ సంస్థానాదీశుల భవనంలో..

సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి

వనపర్తి టౌన్: మొదటి ఉప రాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా దేశానికి ఎన్నో సేవలు చేసిన సేవలు మరువలేనివని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాశ్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా బుధవారం టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారామ్‌ప్రకాశ్ మాట్లాడుతూ.. 21ఏళ్లు దాటని వయస్సులోనే రాధాకృష్ణన్ మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్‌గా సేవలు అందించారని, కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉన్నప్పుడు భారతీయ తత్వశాస్త్రం అనే గ్రంథం రాశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బాలస్వామి నాయుడు, బాలేమియా, గంధం లక్ష్మయ్య, శాంతన్న, కోటయ్య, రమేష్, చంద్రయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అప్రమత్తతతోనే అగ్ని ప్రమదాల నివారణ

ఆత్మకూర్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద బుధవారం సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించారు. ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలు ప్రమాదాల బారిన పడినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈనెల 20వ తేదీ వరకు ప్రధాన కూడళ్లు, గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం వారోత్సవాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సంజీవరెడ్డి, రాముడు, సందీప్‌రెడ్డి, భానుచందర్‌రెడ్డి, వెంకటనర్సయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లోని ఆసుపత్రిలో వైద్యసిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తప్పనిసరి

పాన్‌గల్: వడదెబ్బ తగలకుండా వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలు తప్పక పాటించాలని చింతకుంట ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని చింతకుంటలో వైద్య సిబ్బందితో కలిసి ఆయన పర్యటించి వడదెబ్బ నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపిణీ చేసిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను ఒక లీటర్ నీటిలో కలుపుకొని తాగాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో బయటకు వెళ్లొద్దని, అత్యవసర సమయంలో బయటికి వెళ్లాలంటే టోపి, గొడుగు, రూమాలు తప్పక ధరించాలని సూచించారు. ఎక్కువ నీళ్లు తాగుతూ వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఉపాధిహామీ కూలీలు జాగ్రత్తలను పాటిస్తూ ఉదయం వేళల్లో తొందరగా పనులకు వెళ్లి మధ్యాహ్నం త్వరగా తిరిగి రావాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సతీష్, ఎస్తేరమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చింతకుంటలో ఓఆర్‌ఎస్ పాకెట్లు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

భార్య, అత్తపై అల్లుడి ఫిర్యాదు

అమరచింత: తన భార్య తల్లితో కలిసి తనపై దాడి చేసి గాయపరిచారంటూ అల్లుడు చెన్నారెడ్డి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మండలంలోని చంద్రగఢ్‌కు చెందిన పారిజాత, చెన్నారెడ్డి భార్యభర్తలు. కొన్ని రోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతుండడంతో భార్య పారిజాత ఆమె తల్లితో కలిసి భర్తపై దాడి చేశారు. రక్త గాయాలతో ఉన్న చెన్నారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సురేష్ కుమార్ తెలిపారు.

ఎన్నికల కోడ్ వర్తించదా?

అమరచింత: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కోడ్‌ను అధికారులు పక్కాగా అమలు పర్చాల్సి ఉంది. రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలకు, పార్టీ జెండా కట్టలకు ముసుగులతో కప్పి ఉంచాలి. వీటితో పాటు పార్టీల వాల్ రైటింగ్‌లను చెరిపేయాల్సిన అధికారులు వీటిని అమలు పర్చడంలో అలసత్వం వహిస్తున్నారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి ముసుగు తొలగిపోయి నాలుగు రోజులు దాటుతున్నా మున్సిపల్ అధికారులు వీటిని గమనించడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అందుకే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కమిషనర్ పట్టణంలో ఎన్నికల కోడ్ ఎలా అమలతుతుందో అన్న విషయాలను పట్టించుకోపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.



ముసుగు లేని రాజీవ్‌గాంధీ విగ్రహం

ఉత్సాహంగా ఎద్దుల బండ్ల గిరక పోటీలు



పెద్దదగడలో బహుమతులు అందిస్తున్న నాయకులు

ఆత్మకూర్: ఉమ్మడి జిల్లా ఎద్దులబండ్ల గిరక లాగుడు పోటీలను మండలంలోని మూలమళ్లలో వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో రైతుల ఆధ్వర్యంలో నిర్వహించిన గిరక పోటీల్లో 23 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. అత్యంత ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి సాధించిన మన్నాపురం ఖాసీం ఎడ్ల జతకు రూ.20 వేల నగదు, షీల్డు, రెండో బహుమతి సాధించిన కుచినేర్ల రిషీ జట్టుకు రూ.15వేలు నగదు, షీల్డ్, మూడో బహుమతి గంగన్నపల్లి దర్పన్న జట్టుకు రూ.10 వేలు నగదు, నాల్గో బహుమతి నారాయణపేటకు చెందిన నవీన్ జట్టుకు రూ.8వేలు నగదు, షీల్డును రాష్ట్ర గీతకార్మిక డిపార్ట్‌మెంటు చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రహ్మతుల్లా, తులసీరాజ్, పరమేష్, నల్గొండ శ్రీను, ప్రతాప్‌రెడ్డి, రాజశేఖర్, సహదేవ్, లక్ష్మన్న, ఆనంద్‌గౌడ్, నరేష్, ఖాజపాష, గజేందర్, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

పెద్దదగడలో..

చిన్నంబావి: శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని పెద్దదగడలో బుధవారం బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అరుణ్ సహకారంతో ముఖ్య అనుచరుడు భాస్కర్ నిర్వహించారు. పోటీలను నియోజకవర్గ నాయకులు కల్యాణ్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ విద్యసాగర్ రావు, చిదంబర్‌రెడ్డి, బీచుపల్లి యాదవ్, కృష్ణప్రసాద్ యాదవ్ ప్రారంభించారు. పోటీల్లో మొదటి బహుమతి శ్రీహరి ఎద్దుల జతకు రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి గంగన్న రూ.10వేలు, నాల్గో బహుమతి రూ.10వేలను నిర్వాహకులు ఎంపీటీసీ పుష్పావతి, సురేందర్‌సింగ్, ఉడతల భాస్కర్, బొల్లు నరసింహ, దర్గయ్య, చంద్రశేఖర్ అందజేశారు.



మూలమళ్లలో..

తిక్కవీరప్ప రథోత్సవం

కేటీదొడ్డి: మండలంలోని ఇర్కిచేడులో తిక్కవీరప్ప జాతర రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై పూజలు చేసి రథోత్సవం లాగారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఇర్కిచేడులో గోవిందనామస్మరణ మార్మోగింది. భక్తులు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా పలు మిఠాయి, ఇతర దుకాణాలు వెలిశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీధర్, ఉరుకుంద, టీచర్ గోవిందు, హనుమంతు, గోపి పాల్గొన్నారు.



ఇర్కిచేడులో రథోత్సవాన్ని పూజలు చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి